సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం । 23 । సెప్టెంబర్ । 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శుక్రవారం సాయంత్రానికి 22.632 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 683 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.60,920
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,489
3 శాతం జీఎస్టీతో..	రూ.5,654
సవర (8 గ్రా)	రూ.45,232



వాతావరణం

శుక్రవారం గాలిలో తేమ 61 శాతం ఉంది. శనివారం జిల్లాలో ఉష్ణోగ్రతలు, ఎండతీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

గణేశ్ లడ్డూ రూ.1.25 లక్షలు



లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న చల్లా వెంకటేశ్వర్లు దంపతులు

వెంకటాచలం: మండలంలోని కాకుటూరు వడ్డిపాళెంలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద లడ్డూ ప్రసాదానికి గురువారం రాత్రి వేలంపాట నిర్వహించారు. వేలంపాట పోటాపోటీగా సాగిన నేపథ్యంలో వడ్డిపాళేనికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు దంపతులు రూ.1.25 లక్షలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని గ్రామంలో భక్తులకు పంచిపెట్టారు.

పంట నమోదైతేనే ధాన్యం కొనుగోళ్లు

- జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్



పంట నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న జేసీ కూర్మనాథ్

కొడవలూరు: ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని, తద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయాలకు, పంటనష్టం, పంటలబీమా తదితర ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ సూచించారు. మండలంలోని కొడవలూరు, బసవాయపాళెంలలో శుక్రవారం ఆయన పర్యటించి ఖరీఫ్ పంట నమోదు సూపర్‌చెక్ రికార్డ్సను పరిశీలించి మాట్లాడారు. పంట నమోదు చేసుకొన్న రైతులు విధిగా బయోమెట్రిక్ చేసుకోవాలని, ఈ ప్రక్రియ పూర్తయిన వారు మాత్రమే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలకు అర్హులవుతారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇ.రమాదేవి, ఏఓ లక్ష్మి, మండల సర్వేయర్ మోజెస్, వీఆర్వోలు రఘు, రాహుల్ తేజ్, వీఏఏలు కవిత, విష్ణుప్రియ, గ్రామ సర్వేయర్ లిసా పాల్గొన్నారు.

వీఎస్‌యూకు కంప్యూటర్ల వితరణ




వీసీ సుందరవల్లితో టీహెచ్‌కే కంపెనీ బృందం

వెంకటాచలం: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి టీహెచ్‌కే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) ప్రోగ్రాం కింద 30 కంప్యూటర్లు వితరణగా అందజేసింది. కాకుటూరులోని వీఎస్‌యూకు శుక్రవారం కంపెనీ బృందం వచ్చి వైస్ చాన్సలర్ జీఎం సుందరవల్లిని కలిసి కంప్యూటర్లను ల్యాబ్‌లో అమర్చారు. కంప్యూటర్లు విరాళం ఇచ్చిన కంపెనీకి వీసీతోపాటు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఈఓ-1, 2 లకు జాబ్‌చార్ట్ వేయాలి

- ఎమ్మెల్సీ పి.చంద్రశేఖరరెడ్డి



శాసనమండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డి

నెల్లూరు(టౌన్): విద్యాశాఖలో ఎంఈఓ-1, ఎంఈఓ-2లకు జాబ్‌చార్ట్ వేయాలని ఎమ్మెల్సీ పి.చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలోని శాసనమండలిలో ఆయన విద్య, ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి విద్యా ఫలాలను ప్రతి విద్యార్థికి చేరువ చేస్తున్నారన్నారు.

సైబర్ పంజా

నెట్టింట వేదికగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. మోసాలకు పాల్పడుతూ బ్యాంక్ ఖాతాల్లోని నగదును దోచేస్తున్నారు. ఒక దానిపై ప్రజలకు అవగాహన వచ్చేలోపే మరో కొత్త పద్ధతిలో నేరానికి పాల్పడుతున్నారు. ఎంతోమంది వీరి వలలో చిక్కి నష్టపోతున్నారు. ప్రజాప్రతినిధులు మొదలు పోలీసు అధికారుల వరకు సైబర్ మోసాల బారిన పడిన వారిలో ఉండడం గమనార్హం. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే మనం అప్రమత్తంగా ఉండడం ద్వారానే సాధ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

కార్పొరేట్ కంపెనీలు, బ్యాంక్‌ల ఆఫర్ల పేరుతో నకిలీ లింక్‌లు

- లోన్ యాప్‌ల ద్వారా వేధింపులు
- వలపు వల విసిరి మోసాలు
- అప్రమత్తతే అందరికీ రక్ష



నెల్లూరు (క్రైమ్): నెల్లూరు ప్రగతినగర్‌కు చెందిన ప్రశాంత్‌కు ఓ అజ్ఞాత వ్యక్తి సెల్‌ఫోన్ నుంచి మీ ఖాతా బ్లాక్ చేశామని సందేశం వచ్చింది. ప్రశాంత్ కంగారుపడి తిరిగి అదే నంబర్‌కు కాల్ చేశారు. అవతలి వ్యక్తి ఆధార్, ఏటీఎం వివరాలతోపాటు ఓటీపీ అడగడంతో అతను వెల్లడించారు. దీంతో పలు దఫాల్లో అతని ఖాతా నుంచి రూ.50 వేలు సైబర్ నేరగాడు కాజేశాడు. అలాగే సాంకేతికత అభివృద్ధి నేపథ్యంలో ప్రతిదీ డిజిటలైజేషన్ అయింది. దుకాణాలకు వెళ్లకుండా వస్తువులు, ఆహారం ఇంటికే తెప్పించుకుంటున్నాం. ఎక్కువ మంది ఆన్‌లైన్ షాపింగ్‌పైనే ఆధారపడుతున్నారు. క్యాష్ ఆన్ డెలివరీ ఉన్నా డిస్కౌంట్లు, మరేదైనా ఆఫర్ల కోసం క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా డబ్బులు చెల్లిస్తున్నాం. దీనిని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. నకిలీ వెబ్‌సైట్లను ఆన్‌లైన్‌లో ఉంచుతున్నారు. వాటికి లాగిన్ అయి వ్యక్తిగత వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయడం ద్వారా మన ఖాతాల నుంచి నగదు దోచేస్తున్నారు. ఇలా పలు పద్ధతుల్లో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు.

లోన్ యాప్ వేధింపులు

కొందరు అవసరాలకు ఆన్‌లైన్‌లో రుణాలు ఇస్తామంటూ లింకులు పంపి, ఆ లింక్‌ను ఓపెన్ చేసిన వారి బ్యాంక్ ఖాతా, ఆధార్, మొబైల్ నంబర్లు అడుగుతారు. అనంతరం ఖాతాలో రూ.5 వేల నుంచి రూ.10 వేల లోపు రుణంగా జమ చేస్తారు. తీసుకున్న దానికి పదింతలు చెల్లించినా వేధింపులు ఆగవు. మీ మొబైల్‌లోని కాల్‌డేటా మోసగాళ్ల చేతికి వెళుతుంది. మీపై అసభ్యకరంగా సందేశాలు పంపుతారు. ఈ తరహా రుణాలు తీసుకున్న పలువురు వేధింపులకు గురై ఆత్మహత్యలు చేసుకున్న వారు కూడా ఉన్నారు.

వలపు వల విసిరి

ఒంటరిగా ఉంటున్నారా? అయితే ఈ ఫోన్‌నంబర్‌కు కాల్ చేయండి. డేటింగ్, ఫ్రెండ్‌షిప్ చేస్తామంటూ మన సెల్‌ఫోన్‌కు మెసేజ్‌లు వస్తుంటాయి. ఇలాంటి మెసేజ్‌లకు ఇటీవల నెల్లూరు నగరానికి చెందిన ఓ అధ్యాపకుడు స్పందించాడు. కాల్ చేసిన వెంటనే అవతలి వ్యక్తి నుంచి వాట్సాప్ వీడియో కాల్ వచ్చింది. అందమైన అమ్మాయి ప్రేమగా మాట్లాడుతుండగానే కాల్ కట్ అయింది. కాల్ కొనసాగించాలంటే రూ.1,000 చెల్లించాలని మరో



మెసేజ్ వచ్చింది. దీంతో ఆయన నగదు చెల్లించాడు. మళ్లీ వీడియో కాల్ వచ్చింది. ఆపై న్యూడ్ కాల్ వరకు వెళ్లింది. అవతలి వ్యక్తులు వాటిని రికార్డు చేస్తున్న విషయాన్ని అధ్యాపకుడు గ్రహించలేకపోయాడు. కాల్ ముగిసిన వెంటనే భారీ మొత్తంలో నగదు చెల్లించాలని, లేదంటే న్యూడ్ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామంటూ బెదిరించారు. దీంతో రూ.2 లక్షలు చెల్లించారు. అయినా పదేపదే డబ్బుల కోసం బెదిరింపు కాల్స్ వస్తుండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఏఈపీఎస్‌పైనా..

ఏటీఎం సౌకర్యం లేని ప్రాంతాల్లో నగదును తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా కూడా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. దీని ద్వారా వేలిముద్ర సాయంతో రోజుకు రూ.10 వేల వరకు డ్రా చేసుకునే అవకాశం ఉండడంతో సైబర్ నేరగాళ్లు పలు రూపాల్లో ప్రజల వేలిముద్రలను సేకరించి ఏఈపీఎస్ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు.

నకిలీనా..నిజమేనా ?

ఒక వెబ్‌సైట్ నకిలీదా.. కాదా అని తెలుసుకోవాలంటే వెబ్‌సైట్ లింక్ హెచ్‌టీటీపీఎస్ అని ఉండాలి. చివరలో 'ఎస్' అంటే సెక్యూరిటీ అని అర్థం. ఎస్ లేకుండా వివిధ రకాలుగా ఉంటే అనుమానించాలి. డబ్ల్యూహెచ్‌ఓ.ఐఎస్ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఏదైనా వెబ్‌సైట్ చిరునామా టైప్ చేస్తే దాని పూర్తి వివరాలు వస్తాయి. దీనిని బట్టి మనం అది నకిలీనా.. అసలైందా అని కొంత నిర్ధారణకు రావొచ్చు.

లక్కీ డ్రా గెలిచారంటూ..

మీరు లక్కీడ్రా గెలిచారంటూ ఫోన్‌కు సందేశం వస్తుంది. ఒక్కోసారి మీ చిరునామాకు లేఖ కూడా వస్తుంది. అది నమ్మి ఆ ఫోన్ నంబర్‌కు కాల్ చేస్తే మీరు కొంత నగదు చెల్లిస్తే రూ.లక్షల్లో నగదు పంపుతామని నమ్మబలికి మన ఖాతాల్లోని రూ.లక్షలు ఊడ్చేస్తారు. అలాగే గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబితే రూ.25 లక్షలు వస్తుందని ఆశచూపి సులువైన ప్రశ్నలు అడిగి బుట్టలో వేసుకుంటారు. ఆ తరువాత మీరు గెలుచుకున్న డబ్బు మీకు కావాలంటే ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుందని, అందుకు రూ.2 లక్షలో, రూ.3 లక్షలో పంపాలని చెప్పి ఖాతాల్లోని నగదు దోచుకుంటున్నారు.

ఫిర్యాదు సులభమే

బాధితులు తొందరగా ఫిర్యాదు చేస్తే వీలైనంత మేర సొమ్ము తిరిగి తెప్పించే అవకాశం ఉంది.

- సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్: 1930
- పోర్టల్ సైబర్‌క్రైమ్.జీఓవీ.ఇన్‌లోనూ ఫిర్యాదులు చేయవచ్చు.
- ఆన్‌లైన్‌లో మహిళలపై వేధింపులపై ఫిర్యాదుకు సైబర్‌మిత్ర నంబర్ - 9121211100
- ఆర్థిక నేరాలపై ఫిర్యాదుకు.. 155260

వెంటనే ఫిర్యాదు చేయాలి



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి. తద్వారా పోగొట్టుకున్న డబ్బును ఫ్రీజ్ చేయడానికి వీలవుతుంది. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

– డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి, ఎస్పీ

ఫేస్‌బుక్ హ్యాక్

సమాజంలో పేరున్న ప్రముఖుల ఫేస్‌బుక్ ఖాతాలను హ్యాక్ చేసి వారి ఫొటోలతో కొత్త ఖాతా సృష్టించి ఫ్రెండ్స్ లిస్ట్‌లోని వారందరికీ నగదు అత్యవసరమనే సమాచారం పంపి కాజేస్తున్నారు. అలాగే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్ వంటి వాటిలో అన్‌లాక్ ఉన్న ఖాతాలోని ఫొటోలు తీసి వాటిని మార్ఫింగ్ చేసి నగదు ఇవ్వకుంటే అందరికీ పంపుతామని బెదిరిస్తున్న ఘటనలు అనేకం ఉన్నాయి.

మరిన్ని విధాలుగా..

- తక్కువ పెట్టుబడితే ఎక్కువ సంపాదించవచ్చనే ప్రకటనలు చూసి మోసపోతున్నారు.
- ఉద్యోగం కోసం నౌకరీ.కామ్ లేదా పలు వెబ్‌సైట్లలో అన్వేషించిన పలువురు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు.
- కొందరు కేటుగాళ్లు ఈ–చలానాల పేరుతో ఎస్ఎంఎస్‌లు పంపుతూ మీ వాహనంపై చలానాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో చెల్లించేందుకు ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్లండంటూ సందేశాలు పంపి వెబ్‌సైట్‌లోకి వెళ్లిన వారి ఖాతాల్లోని నగదును మాయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరస్ బగ్స్, లింక్‌లు క్లిక్ చేయరాదని, పాస్‌వర్డ్‌ను తరచూ మారుస్తూ యాంటీవైరస్‌ను లోడ్ చేసుకుని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

చిన్నారులకు వరం ఎన్‌ఆర్‌సీ



ఈమె పేరు సుప్రియ. మనుబోలు మండలం పిడూరు గ్రామం. 20 రోజుల క్రితం బరువు తక్కువగా ఉన్నాడని తన నాలుగు నెలల మగ శిశువును తీసుకుని నెల్లూరులోని సర్వజన ఆస్పత్రికి వచ్చారు. పరీక్షించిన వైద్యులు తల్లీ అంగీకారం మేరకు ఎన్‌ఆర్‌సీలో అడ్మిట్ చేసుకుని చికిత్స మొదలుపెట్టారు. కేవలం 14 రోజుల వ్యవధిలోనే ఆ శిశువు బరువు పెరిగి ఎంతో ఆరోగ్యంగా ఉన్నాడు. వైద్యులు, సిబ్బంది తన బిడ్డకు అవసరమైన మెరుగైన వైద్యం, పౌష్టికాహారం అందించి పునర్జన్మ ప్రసాదించారంటూ సుప్రియ సంతోషం వ్యక్తం చేశారు.



ఈమె పేరు తిరుపతమ్మ. కావలికి చెందిన ఈమె 10 రోజుల క్రితం కామెర్ల బారిన పడిన తన ఐదేళ్ల మనవడు హర్షవర్ధన్‌ను నెల్లూరులోని జీజీహెచ్‌కు తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు ఇన్‌ఫెక్షన్‌తోపాటు పౌష్టికాహార లోపంతో హర్షవర్ధన్ అనారోగ్యానికి గురయ్యాడని గుర్తించారు. వెంటనే ఎన్‌ఆర్‌సీలో చేర్చుకుని అవసరమైన వైద్యసేవలు అందించారు. కేవలం 10 రోజుల లోపే కోలుకున్నాడు. వైద్యులు, సిబ్బంది తమకు అండగా నిలిచారని తిరుపతమ్మ ఆనందం వ్యక్తం చేశారు.

- పౌష్టికాహార లోపంతో బాధపడే పిల్లలకు జీజీహెచ్‌లో వైద్యసేవలు
- 14 రోజులపాటు పోషకాహారం, చికిత్సలు అందిస్తున్న డాక్టర్లు, సిబ్బంది
- కోలుకున్న తరువాత ప్రోత్సాహకాలిచ్చి పంపుతున్న వైనం
- ఆనందం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



బరువు తక్కువగా ఉన్న చిన్నారికి వైద్యసేవలందిస్తున్న డాక్టర్

నెల్లూరు(బారకాసు): పౌష్టికాహార లోపంతో బాధపడే చిన్నారులకు నెల్లూరు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జీజీహెచ్)లోని న్యూట్రిషియన్ రిహేబిలిటేషన్ సెంటర్ (ఎన్ఆర్‌సీ) వరంగా మారింది. పోషకాహార లోపంతో బక్కచిక్కిపోయి, వివిధ రకాల ఇన్‌ఫెక్షన్స్‌తో తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న 0–59 నెలల వయసున్న పిల్లలందరికీ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) నిధులతో ఉచితంగా చికిత్స అందిస్తున్నారు.



ఎన్‌ఆర్‌సీ యూనిట్‌లో చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

వైద్యసేవల్లో ప్రత్యేక చొరవ

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 2012లో 20 పడకల సామర్థ్యంతో ఎన్ఆర్‌సీ యూనిట్ ప్రారంభమైంది. 2018లో 206, 2019లో 200, 2020లో 65, 2021లో 20, 2022లో 594, 2023 ఇప్పటి వరకు 351 మంది చిన్నారులు వైద్యచికిత్సలతోపాటు పౌష్టికాహారం పొందారు. ఎన్ఆర్‌సీ నోడల్ అధికారిగా డాక్టర్ శివరాముడు, వైద్యులు డాక్టర్ ఆమని, డాక్టర్ చందన, న్యూట్రిషియన్ కౌన్సిలర్లు పావని, ఎఫ్రోజ్‌బాన్, స్టాఫ్ నర్సులు వినతిప్రత్యూష, లక్ష్మీకుమారి, అమల తదితరులు ప్రత్యేక చొరవ తీసుకుని చిన్నారులకు సేవలందిస్తున్నారు.

రోజూ 7 నుంచి 9 సార్లు పోషకాహారం

పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు వారి సమస్యకు అనుగుణంగా చికిత్స అందజేస్తూనే రోజూ 7 నుంచి 9 సార్లు ఫార్ములా 100, 75, సీరియల్ బేస్డ్ డైట్ (పాలు, నీరు, చక్కెర, బొరుగులు, కొబ్బరినూనె, ఉడికించిన కూరగాయలు, కిచిడి, నెయ్యితో చేసిన రాగిసరి, అటుకుల పాయసం, తాజా కూరగాయలు, పండ్లు, బెల్లంతో చేసిన సున్నుండలు) అందిస్తున్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రతి రెండు గంటలకోసారి పౌష్టికాహారం అందిస్తారు. తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న వారికి అర్ధరాత్రి మరో రెండుసార్లు పౌష్టికాహారం అందజేస్తారు. ఇలా 14 రోజుల పాటు చిన్నారులను తమ పర్యవేక్షణలో ఉంచుకుని వారు సంపూర్ణంగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేస్తున్నారు. అనంతరం నాలుగుసార్లు ఫాలోఅప్ ట్రీట్‌మెంట్ ఇస్తారు. చివరి ఫాలోఅప్‌లో 14 రోజుల అడ్మిషన్‌కు గాను రూ.1,400 చెక్కు రూపంలో సదరు చిన్నారి తల్లికి అందజేస్తారు. ఈ మొత్తాన్ని శిశువు తల్లి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. చిన్నారుల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న న్యూట్రిషియన్ రిహేబిలిటేషన్ సెంటర్ (ఎన్ఆర్‌సీ) ఎంతో ఉపయోగకరంగా ఉందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత సేవలు సద్వినియోగం చేసుకోవాలి



పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను ఎన్ఆర్‌సీలో చేర్చుకుని మెరుగైన సేవలందిస్తున్నాం. వైద్యులు, న్యూట్రిషియన్ కౌన్సిలర్లు, స్టాఫ్‌నర్సుల పర్యవేక్షణలో చిన్నారులకు కార్పొరేట్ తరహాలో వైద్యం అందిస్తున్నాం. చిన్నారులను ఆస్పత్రికి తీసుకువచ్చిన సదరు తల్లులకు ప్రోత్సాహకాలనూ అందిస్తున్నాం. ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

– డాక్టర్ నరేంద్ర, ఇన్‌చార్జి సూపరింటెండెంట్, జీజీహెచ్

నిర్ణీత గడువు లోపు పరిష్కరించండి

- స్పందన అర్జీలపై అధికారులకు కలెక్టర్ ఆదేశం



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

చేజర్ల: అధికారులు ప్రజల సమస్యలు తెలుసుకొని అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆదేశించారు. చేజర్లలోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం.హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్‌తోపాటు పలువురు అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 229 అర్జీలు వచ్చాయి. భూసమస్యలు, సర్వేకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు తమ సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో మండలస్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా షెడ్యూల్ ప్రకటించి ప్రతి బుధ, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు. వ్యయప్రయాసలకు ఓర్చి జిల్లా కేంద్రానికి రాలేని గ్రామీణ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. చేజర్లలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెళ్లేరుకు చెందిన వేలూరు ఆదిలక్ష్మి తన భూమికి సంబంధించిన సమస్యపై కేసు పెడితే, తిరిగి తన పైనే కేసు పెట్టి పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అధికారులు కూడా ప్రభుత్వ పథకాలు అందకుండా అవస్థలు పెడుతున్నారని కలెక్టర్ ఎదుట వాపోయారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ మహిళ కేసు పెడితే తిరిగి ఆమెపై ఎందుకు కేసు పెట్టారని ప్రశ్నించారు. గ్రామంలో ఆమెను ఇబ్బందులకు గురి చేసే వారిపై తగిన చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఎస్సైను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల వారి అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ బి.చిరంజీవి, డీపీఓ సుస్మితారెడ్డి, డీఆర్‌డీఏ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావ్, నాగరాజు, సర్వే రికార్డ్స్ పీడీ హనుమాన్ ప్రసాద్, ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్, డీఈఓ గంగాభవాని, ఆర్డీఓ కరుణకుమారి, తహసీల్దార్ విజయ్, ఎంపీడీఓ ఎస్.కరిముల్లా, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పీర్ల పార్థసారధి, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముదివర్తిలో ఇరువర్గాల ఘర్షణ



గ్రామంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్న రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి తదితరులు



కోవూరులోని ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులు

- పలువురికి గాయాలు
- గ్రామంలో పోలీస్ పికెట్

కోవూరు(విడవలూరు): వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ ప్రతిమ వద్ద జరిగిన చిన్నపాటి గొడవ ఇరువర్గాలు దాడులు చేసుకొనే వరకు వచ్చింది. ఈ ఘటన విడవలూరు మండలంలోని ముదివర్తిలో శుక్రవారం చోటుచేసుకొంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు ముదివర్తిలోని గాంధీనగర్‌లో వినాయకచవితి సందర్భంగా గణేష్ ప్రతిమ వద్ద గురువారం రాత్రి డ్యాన్సులు వేస్తున్న సమయంలో స్థానిక ఎస్సీకాలనీకి చెందిన కొందరు యువకులకు.. పల్లెపాళేనికి చెందిన యువకులకు మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. ఆ సమయంలో ఇరువర్గాలు సర్దుకొని వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం మరోసారి ఇరుప్రాంతాలకు చెందిన వారు ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈ దాడుల్లో తలారి శ్రీను, ముసలి రామకృష్ణ, దామెర్ల వినయ్, చలం రాజమహేంద్ర, రావూరు సునీల్, తిమ్మిరెడ్డి హరికృష్ణ, తిమ్మిరెడ్డి బ్రహ్మయ్య, సుధాకర్ గాయపడ్డారు. క్షతగాత్రులు కోవూరు, నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్సపొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను శాంతింపచేశారు. ఓ సందర్భంలో పోలీసులపై ఎదురు తిరిగి ఓ కానిస్టేబుల్‌ను గాయపరిచారు. నెల్లూరురూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో బుచ్చి సీఐ జి.రామారావు, పలువురు ఎస్సైలతోపాటు మూడు స్పెషల్ పార్టీ పోలీసుల బృందాలు ముదివర్తికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా రూరల్ డీఎస్పీ మాట్లాడుతూ వినాయకచవితి ఉత్సవాలను కలిసిమెలిసి జరుపుకోవాలని, విభేదాలు పెట్టుకొని ఘర్షణలకు పాల్పడకూడదని తెలిపారు. స్పెషల్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామని, ఎవరు శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గంధ మహోత్సవం నిర్వహణపై నేడు నిర్ణయం

- కోర్టు ఆదేశాలతో చర్యలు తీసుకోనున్న వక్ఫ్‌బోర్డు

ఆత్మకూరు: ఏఎస్‌పేటలోని శ్రీహజ్రత్ ఖాజానాయబ్ రసూల్, దొరసానమ్మ దర్గాలో రెండు రోజులపాటు నిర్వహించనున్న గంధ మహోత్సవం శనివారం రాత్రి ప్రారంభం కానుంది. అయితే గతంలో దర్గా పీఠాధిపతిగా వ్యవహరిస్తూ పోక్సో కేసు వంటి పలు ఆరోపణలు ఎదుర్కొంటూ సస్పెన్షన్‌కు గురైన సజ్జదా హఫీజ్‌పాషా ఎట్టకేలకు కోర్టు ఆదేశాలతో దర్గాలో ప్రార్థనలు నిర్వహించుకొనేందుకు అనుమతులు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో కోర్టులో కేసులు నడుస్తున్న క్రమంలో పవిత్రమైన అమ్మవారి గంధ మహోత్సవం హఫీజ్‌పాషా చేతులమీదుగా నిర్వహించరాదని, ఆ వంశానికే చెందిన 8 మందిలో ఒకరికి అప్పగించాలని కొందరు ఇటీవల కోర్టుకు వెళ్లారు. దీంతో హైకోర్టు శుక్రవారం సాయంత్రం ఫిర్యాదుదారుల ఆరోపణలను పరిశీలించి ఆ ఇద్దరి (హఫీజ్‌పాషా, ఫిర్యాదు చేసిన గౌస్‌బాషా వర్గీయుల)ని వక్ఫ్‌బోర్డు విచారణ చేసి సరైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. కాగా ఈ విషయమై వక్ఫ్‌బోర్డు సూపరింటెండెంట్ హుస్సేన్‌బాషాను సంప్రదించగా కోర్టు ఆదేశాలు అందిన మాట వాస్తవమేనని, ఈ విషయమై శనివారం పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఉన్నతాధికారులకు పరిస్థితులు తెలియజేస్తామన్నారు.



• జీవన పోరాటం

కొందరి జీవితం సాఫీగా సాగిపోతుంది. మరికొందరి పరిస్థితి అలా కాదు. నిత్యం పోరాటం చేయాల్సిందే. కుటుంబ పోషణ కోసం ఓ దివ్యాంగుడు నెల్లూరు వనంతోపు సెంటర్ వద్ద పానీపూరి బండిని తోసుకుంటూ వెళ్తుండగా తీసిన చిత్రం. – సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

డిజిటల్ చెల్లింపులపై ప్రత్యేక దృష్టి

నెల్లూరు(పొగతోట): గ్రామ పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని ట్రైనింగ్ అధికారులు సూచించారు. నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శిక్షణలో ఇచ్చిన సూచనల ప్రకారం ఈ ప్రక్రియను నిర్వహించాలన్నారు. పొరపాట్లు దొర్లకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

చవితి వేడుకల్లో విషాదం

వింజమూరు(ఉదయగిరి): మండలంలోని శంఖవరంలో గురువారం రాత్రి చవితి వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన పట్టిబోయిన మస్తాన్ (48) చవితి వేడుకల్లో భాగంగా పండరి భజన చేస్తుండగా ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే ఆయన్ను వింజమూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మస్తాన్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

• ఉదయగిరి సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి

కొండాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గరిమెనపెంట పంచాయతీలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి పథకాల వల్ల జరిగిన లబ్ధిని వివరించి బుక్‌లెట్లు పంపిణీ చేశారు. సమస్యలు ఆరాతీశారు. పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు పక్కాగా పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. కోవిడ్ కష్టకాలంలో ప్రభుత్వం పేదలకు అండగా నిలిచిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయితే టీడీపీ నాయకులు, దత్తపుత్రుడు, ఎల్లోమీడియా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు తగిన ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలను ఆదుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర, గుడవళ్లూరు సొసైటీ చైర్మన్ కర్తం శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యారం నరసింహారావు, స్థానిక ఎంపీటీసీ గోపిదేశి యానాదమ్మ, సర్పంచ్ గున్నా విజయమ్మ, నాయకులు యారం వెంకటేశ్వర్లు, ముసలారెడ్డి, శ్రీనివాసులు, కమలాకర్, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి. చిత్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

మోటార్‌బైక్‌ను ఢీకొన్న కారు

• ఇద్దరికి గాయాలు

నాయుడుపేట టౌన్: మండలంలోని నరసారెడ్డికండ్రిగ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం మోటార్‌బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని జైహింద్ కాలనీకి చెందిన బేల్దారి కార్మికుడు పొట్లూరు రంగారావు, మరో కార్మికురాలు శ్రీవాణి బైక్‌పై నరసారెడ్డికండ్రిగ జాతీయ రహదారి కూడలి వద్ద రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో చెన్నై నుంచి గూడూరు వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో రంగారావు, శ్రీవాణికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై కృష్ణయ్య ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. కేసు దర్యాప్తులో ఉంది.

హోరాహోరీగా ఫుట్‌బాల్ పోటీలు



క్రీడల ప్రారంభోత్సవంలో అతిథులు



ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర స్థాయి పురుషుల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ – 2023 పోటీలు నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం మొదలయ్యాయి. నుడా చైర్మన్, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, నెల్లూరు క్లబ్ ప్రెసిడెంట్ పి.సుధాకర్‌రెడ్డి, డీఎస్‌ఏ చీఫ్ కోచ్ ఆర్‌కే యతిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి ఉమాశంకర్, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్లలో అవకతవకలపై విచారణ

నెల్లూరు(టౌన్): వలస పిల్లల కోసం ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టళ్లలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై కమిటీ సభ్యులు విచారణ చేపట్టారు. నలుగురు సభ్యులతో కూడిన కమిటీ నెల్లూరుకు వచ్చింది. కావలి, బుచ్చిరెడ్డిపాళెం, దగదర్తి, ఆత్మకూరు తదితర మండలాల్లో హాస్టళ్లు నిర్వహించిన ప్రాంతాలను సభ్యులు శుక్రవారం పరిశీలించారు. వాటికి సంబంధించి రికార్డులను సమగ్రశిక్ష కార్యాలయం నుంచి తెప్పించుకున్నారు. విద్యార్థుల వివరాలను ఆ సమీపంలోని ఉన్న పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. హాస్టల్‌కు వచ్చారా?, ఎన్ని రోజులు వచ్చారు? తదితర వివరాలను ఆరా తీసినట్లు తెలిసింది. ఒక్కో సీజనల్ హాస్టల్‌కు సంబంధించి విద్యార్థి వివరాలను తెలుసుకునేందుకు ఇద్దరు కమిటీ సభ్యులు వెళ్లినట్లు సమాచారం. శనివారం నెల్లూరు, వెంకటాచలం, మనుబోలు, సైదాపురం తదితర ప్రాంతాల్లో సీజనల్ హాస్టల్స్‌లో ఉన్న విద్యార్థుల వివరాలను సేకరించనున్నట్లు తెలిసింది. పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలిస్తే అవకతవకలు బయటపడే అవకాశం ఉందని ఆ శాఖ ఉద్యోగులే చెబుతున్నారు.

డా॥ పెళ్లకూరు రవీంద్ర రెడ్డి గారి 27వ వర్ధంతి



మీరు నేర్పిన మానవత్వపు విలువలు, సేవాతత్పరత స్ఫూర్తిగా...
తేది 24-09-2023 ఆదివారం
ఉదయం 9 గం॥ నుండి టౌన్ హాల్ నందు
ఉత్తమ సమాజ సేవకులకు గౌరవ సన్మానం
మీకివే మా ఆత్మీయ ఆహ్వానం
జననం: 03-06-1946
మరణం: 23-09-1996
మీ...
కుటుంబ సభ్యులు మరియు విద్యార్థులు

శ్రీవైజయంతి ఫర్నిచర్ ఎక్స్‌పో-2023 ప్రారంభం

నెల్లూరు(బృందావనం): నెల్లూరు మినీబైపాస్ రోడ్డులో ఉన్న జీపీఆర్ కల్యాణ మండపంలో శ్రీవైజయంతి ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో శ్రీవైజయంతి ఫర్నిచర్ ఎక్స్‌పో–2023 శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం కిల్లి జోగారావు దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్ రంగంలో మూడు దశాబ్దాలుగా వినియోగదారుల నమ్మకాన్ని చూరగొన్న శ్రీవైజయంతి సంస్థ రాష్ట్రంలో 10 శాఖలతో రూ.110 కోట్ల టర్నోవర్‌తో విజయవంతంగా కొనసాగుతుండడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడారు. శ్రీవైజయంతి ఎలక్ట్రానిక్స్ అధినేతలు ఎల్.నిరంజన్‌రెడ్డి, రామిరెడ్డి మాట్లాడుతూ సోఫా సెట్, డబుల్ కాట్స్, డైనింగ్ టేబుల్స్, దివాన్‌సెట్ వంటి వందలాది ఫర్నిచర్ ఉత్పత్తులపై 50 శాతం డిస్కౌంట్ అందిస్తున్నామన్నారు. బజాజ్ ఫైనాన్స్ సహకారంతో ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా రూ.999 చెల్లించి లేటెస్ట్ మోడల్ ఫర్నిచర్‌ను సొంతం చేసుకోవచ్చన్నారు. కూపన్లతో లక్కీ డ్రా నిర్వహించి ప్రోత్సాహకంగా 55 అంగుళాల ఎల్‌ఈడీ టీవీని అందజేస్తున్నామన్నారు. ఎంపిక చేసిన మోడల్స్‌ను నగర పరిధిలో ఫ్రీ డెలివరీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వీగార్డ్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం జోగారావు

అల్లూరు నగర పంచాయితీ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 754/2023/ఇ1 తేది: 22-09-2023

అల్లూరు నగర పంచాయితీ - ఇంజనీరింగ్ విభాగము - బిజియంపి గ్రాంటు నిధుల నుండి రూ. 120.00 లక్షలతో టెండరు నెం. 1 నుండి 7 మరియు 12 నుండి 26 వరకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఇ.సిస్టమ్ టెండర్లు రెండవ సారి కోరబడుచున్నవి.
బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం: 29-09-2023 సా॥ గం. 5.00ల వరకు
ప్రైస్ బిడ్ తెరవబడు తేది మరియు సమయం: 30-09-2023 ఉ॥ గం. 10.00 లకు
మిగతా వివరములు www.apeprocurement.gov.in నందు సంప్రదించవలెను.
సంప్రదించవలసిన సెల్ నెం. 83742 09954

కమీషనరు,
అల్లూరు నగర పంచాయితీ

రాష్ట్రస్థాయి పోటీలకు చాకిచర్ల విద్యార్థులు

ఉలవపాడు: రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మండల పరిధిలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు పి.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన వివరాలు వెల్లడించారు. అండర్–16 విభాగంలో పున్నేపల్లి ప్రేమ్‌కుమార్, వీరమల్లు గీతిక ఎంపికైనట్లు వెల్లడించారు. 30వ తేదీ నుంచి నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారన్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు జనార్దన్, గ్రామస్తులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, వ్యాయామ ఉపాధ్యాయుడు

14వ వర్ధంతి



స్నేహశీలి, మంచితనం, ఆప్యాయత, అనురాగం మూర్తీభవించిన
డా॥ మేదూరు మాధవరావు M.B.B.S., DGO
అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ State Leprosy Officer
గారు మా నుండి దూరమై నేటికి 14 సం॥లు గడుస్తున్నా వారి మధుర జ్ఞాపకాలు మా మదిలో మెదలుతూనే ఉన్నాయి.
భార్య: వై. రామసుబ్బమ్మ 9177773325
కుమారుడు - కోడలు
M వంశీకృష్ణ – కిరణ్మయి
M.Tech., IIT Software Engineer M.Tech
మనుమరాలు : M. మోదిని
కుమారుడు : M. సాయికృష్ణ, M.Tech Asst. Professor
Date of Birth 19-11-1950
Date of Death 23-09-2009

'నా కుమారుడిని కోడలే చంపించింది'

• పోలీసులకు ఫిర్యాదు

నాయుడుపేటటౌన్: 'నా కోడలు వేరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుని, పథకం ప్రకారం నా కుమారుడిని హత్య చేయించింది' అని పశ్చిమబెంగాల్ ప్రాంతానికి చెందిన కార్తీక్ మండల్ అనే వ్యక్తి వాపోయాడు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీసులను కలిసి ఫిర్యాదు చేశాడు. వారి కథనం మేరకు.. ఈనెల ఒకటో తేదీ అర్ధరాత్రి మేనకూరు సెజ్ పరిధిలోని లాయల్ టెక్స్‌టైల్స్ పరిశ్రమలో పనిచేస్తున్న చరణ్‌జిత్ మండల్ (31) హాస్టల్ మిద్దెపై నుంచి పడి ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనపై 2వ తేదీ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న కార్తీక్ మండల్ పశ్చిమ బెంగాల్ నుంచి తన కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాయుడుపేటకు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తన కుమారుడి మృతికి ప్రధాన కారణం కోడలు, ఆమె కుటుంబసభ్యులేనని ఎస్సై వేణుకు కార్తీక్ తెలిపారు. కోడలు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని ఇంటి నుంచి వెళ్లిపోయిందని, ఆపై నగదు కోసం మానసికంగా తన కుమారుడిని వేధించి చంపించిందని వాపోయాడు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్, నెల్లూరు
(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య బ్యాంకు) Regd.No.2523, Ph : 0861-2328221

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ తెలియపరచిన వ్యక్తులు మా బ్యాంక్ నందు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణములు పొందియున్నారు. గతంలో సదరు ఋణములు వడ్డీతో సహా చెల్లించి నగలు విడిపించు కొమ్మని లిఖిత పూర్వకముగా రిజిష్టరు నోటీసుల ద్వారా తెలియజేయడమైనది. కాని వారి నుండి ఎలాంటి స్పందన లేని కారణంగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయుట ఏమనగా సదరు బంగారు నగలను తేది 09-10-2023 సోమవారం ఉదయం 11.00 గంటలకు మా హెడ్ ఆఫీసు, నెల్లూరులో బహిరంగ వేలము వేయబడును. వేలంపాట పాడదలచిన వారు రూ. 10,000/- ధరావత్తు తేది 09-10-2023 సోమవారం ఉదయం 10.30 గం॥లోపు చెల్లించి పేర్లు నమోదు చేసుకొనవలెను. ఈ ప్రకటన ఖర్చు ఖాతాదారులే భరించవలెను. ఇదే చివరి నోటీసుగా భావించవలెను. పై వేలం జరుపు విషయంలో ఏదైనా మార్పులు జరుపుటకు గాని వేలం నిలుపుదలకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

వ.నెం.	బ్రాంచి పేరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	ఖాతానెం.	బంగారం గ్రాములలో
1	బుచ్చిరెడ్డిపాళెం	అశ్విన్ కుమార్ ఇన్నమూరి	209000078097	12.00

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి
శ్రీ డా॥ చల్లా శంకర్‌బాబు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు.

అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు



కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ జరిగి 16 రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. 16 రోజుల పండగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈఓ కృష్ణవేణి పర్యవేక్షించారు.

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి : రూ.70
సన్నవి : రూ.40
పండ్లు : రూ.10

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్) : 128
లేయర్ (లైవ్) : 115
బ్రాయిలర్ చికెన్ : 222
బ్రాయిలర్ స్కిన్‌లెస్ : 248
లేయర్ చికెన్ : 195

బంగారు గొలుసు అపహరణ

గుడ్లూరు: మహిళ మెడలో నుంచి దొంగలు బంగారు గొలుసును అపహరించారు. ఈ ఘటన మండలంలోని చెంచిరెడ్డిపాళెం రామానగర్‌లో గురువారం అర్ధరాత్రి జరిగింది. బాధితురాలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి కథనం మేరకు.. యాళ్ల మాల్యాద్రి అతని భార్య సుబ్బరత్తమ్మ గురువారం రాత్రి భోజనం చేశాక ఇంటి ముందు ఆరుబయట నిద్రపోయారు. అర్ధరాత్రి సమయంలో సుబ్బరత్తమ్మ దగ్గరకు వచ్చిన ముగ్గురు దొంగలు ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును కట్ చేశారు. నిద్ర నుంచి మేలుకున్న ఆమె కేకలు వేస్తూ వారిని పట్టుకోవడానికి ప్రయత్నించింది. అప్పటికే గొలుసును లాక్కున్న దొంగలు ఆమెను నెట్టేసి పారిపోయారు. భార్యాభర్తలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు లేచి దొంగల కోసం గాలించారు. నాలుగు సవర్ల బంగారు గొలుసును అపహరించారని బాధితురాలు పోలీసులకు తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ బ్రాంచ్ (13503) లక్ష్మీ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు-524004. SPSR నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905286

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ నెల్లూరు ఎస్.ఎమ్.ఇ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత/హామీదారు: మెస్సర్స్ భార్గవ్ ఇండస్ట్రీస్, భాగస్వామ్య సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్-1: శ్రీ సంగంశెట్టి చంద్రమౌళి, పార్టనర్-2: శ్రీమతి సంగంశెట్టి కవిత గారు చెల్లించవలసిన బకాయి రూ. 34,35,758.02 + తేది. 01.09.2023 నుండి వర్తించు వడ్డీ మరియు ఛార్జీలను మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ నెల్లూరు ఎస్.ఎమ్.ఇ బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 25.10.2023 న "ఎక్కడ ఏలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 25.10.2023, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్, నెల్లూరు వారి ఖాతా నెం.209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013503 కు తేది: 21.10.2023. సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు:

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రేషన్, దగదర్తి మండలం, ఉప్పగుంటపాలెం గ్రామపంచాయితీ, ఉప్పగుంటపాలెం గ్రామభూములు, పట్టా నెం. 107, సర్వే నెం.163 నందు ఎ. 11.65 సెంట్లు, సబ్-డివిజన్ ఎస్ నెం.163-బి లోని ఎ.0.50 సెంట్లు లేదా 0.202 హెక్టార్ల భూమి. హద్దులు: తూర్పు: కిసాన్ సెజ్ యొక్క ప్రహరీ గోడ, దక్షిణం: నంబూరి మోహనరావు యొక్క భూమి, పడమర: డొంకా, ఉత్తరం: కొండా నిరంజన్ రెడ్డి భూమి. ఈ హద్దులు, అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఎ. 0.50 సెంట్లు లేదా 0.202 హెక్టార్ల భూమి.

రిజర్వు ధర: రూ. 6,89,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 69,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 9440905286
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 20.09.2023, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR

■డైరెక్ట్ ఫైనల్ ఇయర్: BA, B.Com, B.Sc, BBA, BCA,MBA,MCA,Diploma,B.Tech,10th,Inter, APOSS ద్వారా పాసయ్యే అవకాశం. Maruthi Academy, Nellore. Cont: 90320 30145, 147 [NA-10941]

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4605]

REAL ESTATE

FLAT FOR SALE

■ RTC దగ్గర, అరవింద నగర్, స్ప్రింగ్ నెస్ట్ అపార్ట్‌మెంట్ 1650 చ॥అ॥ల, 3బెడ్ రూమ్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్ : 82979 79596, 90250 85283 [V- 2154]

■నెల్లూరు బాలాజీనగర్ దగ్గర శ్రీనగర్‌లోని అపార్ట్‌మెంట్-5వ ఫ్లోర్ నందు 2BHK,1050 SFT East Facing Flatఅమ్మకమునకు కలదు. (No-Parking).సంప్రదించండి:9949284848. [NA-5884]

FOR SALE

■Commercial Property for Sale Land Building 1428 Sq.yds 24500 Builtup Area at Saidabad,Hyd. Rent getting 5 Lakhs. Ph: 9849090098 [HA-346]

■పొదలకూరురోడ్డులో నేతాజీనగర్,8వ వీధిలో 80 అంకణాలు గల స్థలంలో 200 అంకణాలు (G+2) R.C.C. Structure కలిగి ఉన్న Semifinished బిల్డింగ్ అమ్మకానికి లేదా సేల్ & డెవలప్‌మెంట్ కొరకు ఇవ్వబడును. సంప్రదించండి: 99664 96448, 99665 79042. [N-785364]

PLOT FOR SALE

■పార్థసారథి లేఅవుట్‌లో ప్లాట్-17, సింధు తపోవన్‌ప్లాట్-3,గుండ్లపాళెం రోడ్డులో ప్లాట్-20, గొలగమూడి రోడ్డు, సత్యంజీ లేఅవుట్ ప్లాట్-50, వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కాలేజి ఎదురు లేఅవుట్‌లో 4 ప్లాట్లు అమ్మబడును. 98664 10052. [N-1205767]

TO-LET

■నెల్లూరు దర్గామిట్ట మెయిన్‌రోడ్డు, రెయిన్ సినిమా దగ్గర, IndusInd బ్యాంకు బిల్డింగ్‌లో 1750 Sft గల 2 కమర్షియల్ ఫ్లోర్లు & 350 Sft ఆఫీసు రూం. పార్కింగ్, లిఫ్ట్‌తో అద్దెకు కలదు. సంప్ర: 94408 28975, 98664 50451. [NA-5885]

SERVICES

BUSINESS OFFER

■మీకు తెలిసినవంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీరో హోమ్‌ఫుడ్ కిచెన్ ప్రారంభించి ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్ లో పాల్గొనేందుకై సంప్ర: 6309527444 [H-189296]

GOLD FINANCE

■ బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. 62813 46878, 98851 82772. [N-1231143]

FOR SALE

■నెల్లూరు సిటీలో రన్నింగ్‌లో ఉన్న సూపర్ మార్కెట్ అమ్మబడును లేదా పార్ట్‌నర్‌షిప్ ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. సెల్: 70326 10569. [NA-5900]

WANTED

■Electric Vehicle Service Engineer. Salary : 12000-15000 / Month. Qualification : ITI / B.Tech Electrical. Job Loaction: Nellore. Contact: 9959675360. [NA-5239]

■Wanted Experienced Vice Principal for reputed School. Salary : 15,000/-. Contact : 63034 39646, 63051 54417. [NA-5897]

■Wanted Experienced Teachers to Teach English from 3to 9 Classes. Salary : 15,000/-. Contact : 84998 16075. [NA-5898]

■ Led Light Company Looking for Sales Manager Male/Female-4. for details call : 76590 40542 [G-7685]

■ Wanted Customer Care Executive Qlf: Inter/ Degree, Experience : Freshers or any, ✆ 9866660046 / 8019999838. [T-2157]

■నెల్లూరు సిటీ అమెజాన్ నందు వర్క్ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీమైన జీతం ఇవ్వబడును. వివరాలకు సంప్ర: 93912 40756, 79936 91149. [NA-22729]

■మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221639]

■కావలి ప్రశాంతి ఫ్యూయల్స్ Bharath Petroleum పెట్రోలు బంకు నందు పని చేయుటకు పంపు బాయ్స్‌కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 63055 86391, 92478 63319 [N-1205766]

■నెల్లూరు టౌన్ B.V.నగర్‌లో (ఫ్యామిలీకి) వంట పని, ఇంటి పని చేయుటకు లేడి వంట మనిషి కావలెను. Age: 40 సం॥ లోపు. ఆకర్షణీయమైన జీతం కలదు. 76758 54689. [N-785367]

■BBR Oil Filling Station భారత్ పెట్రోలియం నందు పని చేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. ఇరుగాళమ్మ గుడి ఎదురుగా, మూలాపేట, నెల్లూరు. సెల్: 98669 06803. [N-1189197]

■షాప్ నందు పని చేయుటకు బాయ్ కావలెను. నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 86393 85038, 97016 94987. [NA-22731]

■నెల్లూరులో లోకల్‌లో తిరుగుటకు కార్ డ్రైవర్ కావలెను. వివరములకు సంప్రదించండి: 83284 91927, 98660 86696. [NA-22732]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పని చేయుటకు యువతి / యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 95501 89885. [NA-5896]

■నెల్లూరు, హరనాథపురం మెయిన్ రోడ్‌లో AMR పెట్రోల్‌బంకు నందు డేటైమ్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువతి/యువకులు & ఎయిర్‌బాయ్స్ కావలెను. సంప్ర: 8985264143, 9494797343. [NA-5889]

■బిర్యాని మాస్టర్ అసిస్టెంట్, వంట మాస్టర్ అసిస్టెంట్,పార్సిల్ విభాగంలో పని చేసేందుకు అనుభవం కలవారు మా హోటల్‌కు కావలెను. సంప్రదించండి.7989929387, 7095706386. [NA-2546]

■వాటర్ ప్లాంట్ నందు పర్మినెంటుగా పని చేయుటకుడ్రైవింగ్‌వచ్చినసేల్స్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఉచిత వసతి. ఉత్సాహవంతులైన యువకులు సంప్ర: 91820 09306. [NA-22724]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ మెడికల్ షాపులో పని చేయుటకు సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్ మరియు లేడి అకౌంటెంట్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 75698 97700. [NA-22725]

■సెక్యూర్‌సెక్యూరిటీసర్వీసెస్ నెల్లూరు నారాయణరెడ్డిపేట పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ ASOలు మరియు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కావలెను. సెల్ : 80748 01447 [NA-22727]

■రాఘవ ఆటోఫైనాన్స్ నందు పని చేయుటకు Tally తెలిసిన అకౌంటెంట్ (M) కావలెను. అర్హత: B.Tech or MBA. వయస్సు: 23-32 సం॥లు. సంప్రదించండి : 7993454965, 9100980840. [NA-5891]

■నెల్లూరు,వనంతోపుసెంటర్‌లో(కొండాయపాళెం) భారత్ పెట్రోలియంబంకు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన పంపు బాయ్స్/గర్ల్స్ కావలెను. జీతం:13000.మేనేజర్ కావలెను. 9295550555. [NA-5238]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221708]

■ గాయత్రి గ్రూపు, VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధుల సేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15 to 22 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 62812 08600, 6281208656 [B-1068116]

■ మీరు ఉన్నచోట నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో నెలకు అధిక ఆదాయం సంపాదించవచ్చు. పార్ట్/ ఫుల్ టైం. ఎటువంటి ఫీజులు లేవు. ఫోన్: 97015 05819 [V-797412]

■ మీ దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటే నిజాయితీగా మీ చోటనుండే వర్క్ చేస్తూ మా సపోర్ట్‌తో నెలకు అధిక ఆదాయం సంపాదించవచ్చు.ఇంటర్ పైన చదివి, 20-35 సం॥వారు, ఏలాంటి ఫీజు లేదు. ఫోన్: 93926 87981 [V-797413]

■యువరాజ్ ఎంటర్ ప్రైజెస్ నందు జిల్లాలోని ప్రతి మండల గ్రామాల నుండి సర్వేచేయుటకు స్టాఫ్ & స్టోర్స్ M/F కావలెను. Q.10th - డిగ్రీ జీ॥ 10-15 వేలు ✆ 9014914193, 8985604348. [O-191621]

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పని చేయుటకు అభ్యర్థులు కావలెను. Work from Home కూడా అందుబాటులో ఉంది. P/T-8000, F/T-ఆకర్షణీయమైన జీతం. 8712180064 [G-32]

■ సూళ్ళూరుపేట ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 10th/ ఇంటర్/45 సం.లోపు, జీ: 12,000 /8గం.ల డ్యూటీ, EPF, ESI,రూం, భోజన సదుపాయం కలదు. 8886664039. [T-4608]

■ కన్సల్టెన్సీ కాదు: VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-630]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీతం: 18K. హైదరాబాద్: 9640258899, విజయవాడ: 9640648899 [HA-631]

■కోవూరు మండలం, పడుగుపాడు నందు ITC Distrubution కంపెనీలో పని చేయుటకు Sales Man, Hawkers, Godown Superviser, Loading Boys, Drivers మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర : 63038 84090. [NA-1231957]

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ కొరకు శ్రీమంతుల ఇళ్ళలో ముసలి వారికి సేవ చేయుటకు ఇంటి/వంట పని, బేబీ కేర్ కొరకు 10th P/F, 19-30 సం. వర్కర్స్ కావలెను. భో+వ+ జీ. 18 to 21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు. ✆ 86397 56226, 86397 56219 [B-1068113]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.